కమలాపూర్ : మండల కేంద్రంలో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

శాయంపేట : కూడలిలో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

వేలేరు : మండల కేంద్రంలో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

కాంగ్రెస్ పాలనలో రైతులకు కన్నీళ్లు

- ప్రజావ్యతిరేక పాలన సాగిస్తున్న సీఎం
- రేవంత్‌రెడ్డికి రైతుల ఉసురు తాకడం ఖాయం
- కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి
- రైతు భరోసా కోసం జిల్లా వ్యాప్తంగా నిరసనలు

ఐనవోలు : పున్నేల్ క్రాస్ వద్ద జాతీయ రహదారిపై రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

కాజీపేట, అక్టోబర్ 20 : కాంగ్రెస్ పాలనలో రైతులకు కన్నీళ్లు మిగిలాయని, సీఎం రేవంత్‌రెడ్డికి రైతుల ఉసురు తాకడం ఖాయమని కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి అన్నారు. రైతు భరోసా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు హనుమకొండ జిల్లా పార్టీ అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ ఆదేశానుసారం కాజీపేట చౌరస్తాలో ఆదివారం రైతులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. చౌరస్తాలో అర గంటకు పైగా రోడ్డుపై బైఠాయించి, రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా మర్రి యాదవరెడ్డి మట్లాడుతూ రైతులకు అండగా ఉండాల్సిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు బంధును నిలిపివేసి అన్నదాతలను ఇబ్బందులకు గురిచేయడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్నదన్నారు. కేసీఆర్ పాలనలో తెలంగాణలో రైతులు సుభిక్షంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా రైతులకు ఆంటంకాలు సృష్టిస్తూ ఇబ్బందులకు గురి చేస్తోందని వాపోయారు. ఎమ్మెల్యేలు సీఎంకు భజన చేయడం తప్ప రైతుల కోసం మాట్లాడిందిలేదన్నారు. రైతుల వెంట బీఆర్ఎస్, కేసీఆర్ ఉంటారన్నారు. రైతులను కన్నీళ్లు పెట్టిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వానికి పతనం ఖాయమైందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సంకు నర్సింగరావు, బీఆర్ఎస్ నాయకులు నార్లగిరి రమేశ్, నయీముద్దీన్, సుంచు కృష్ణ, శిరుమల్ల దశరథం, దువ్వ కనకరాజు, గబ్బేట శ్రీనివాస్, అజ్జల్, వినయ్, రామస్వామి, బస్వ యాదగిరి, నయీం జుబేర్, శంకర్, భిక్షపతి, కరుణ్, మాచర్ల ప్రభాకర్ పాల్గొన్నారు.

రేవంత్ వెంటనే గద్దె దిగాలి : మాజీ ఎమ్మెల్యే వొడితెల

ఎల్కతుర్తి : రైతు భరోసా కింద రైతులకు ఎకరాకు రూ.7500 ఇస్తానని మాట తప్పిన సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే గద్దె దిగాలని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ డిమాండ్ చేశారు. నియోజకవర్గ కేంద్రంలో జరిగిన నిరసన సభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రైతుభరోసా ఇవ్వలేమని సాక్షాత్తు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి చెప్పారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మోసం చేసి గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డి ముక్కు నేలకు రాయాలన్నారు. రుణమాఫీ, రైతుభరోసా ఇచ్చే వరకూ వదిలేదేలేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, మండలాధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు. కాగా, మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు వ్యాఖ్యలకు నిరసనగా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుభరోసా కింద ఎకారకు రూ.15వేలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ నేడు మాట తప్పడం సరికాదన్నారు. రైతుభరోసా వెంటనే అందజేయాలని డిమాండ్ చేశారు. మండల అధ్యక్షుడు పిట్టల మహేందర్, సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్, వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, నాయకులు ఎల్తూరి స్వామి, తంగెడ మహేందర్, కడారి రాజు, తంగెడ నగేష్, గొల్లె మహేందర్, గుండా ప్రతాప్‌రెడ్డి, సాంబమూర్తి, వేముల సమ్మయ్య, దేవేందర్‌రావు, సాతూరి చంద్రమౌళి, అల్లకొండ రాజు, కమలాకర్‌రావు, ప్రదీప్, రవీందర్‌రెడ్డి, గొడిశాల వినయ్, విక్రంగౌడ్, ఎండీ మదార్, సాతూరి శంకర్, చిట్టి గౌడ్, హింగె భాస్కర్, వెంకన్న, కుమారస్వామి, శ్రీనివాస్, బాబు, కార్తీక్, నరేశ్ పాల్గొన్నారు.

పరకాలలో..

పరకాల : కేటీఆర్ పిలుపు మేరకు పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు, బీఆర్ఎస్ నేత బండి సారంగపాణి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు వెంటనే రైతు భరోసా నిధులను జమ చేయాలని, రెండు లక్షల రుణమాఫీని పూర్తి చేయాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నల్లెల్ల లింగమూర్తి, మండల కమిటీ అధ్యక్షుడు చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి, నాయకులు ఆముదాలపల్లి అశోక్, శనిగరపు నవీన్, అడప రాము, గందె వెంకటేశ్వర్లు, పంచగిరి శ్రీనివాస్, తెలంగాణ కుమార్, నక్క చిరంజీవి, దుంపేటి నాగరాజు, గంట కళావతి పాల్గొన్నారు.

శాయంపేటలో..

శాయంపేట : రైతు భరోసా ఇవ్వకుండా మోసం చేసిన కాంగ్రెస్ సర్కారుకు గుణపాఠం తప్పదని మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి అన్నారు. శాయంపేట బస్టాండ్ సెంటర్‌లో పార్టీ శ్రేణులతో కలిసి ధర్నా నిర్వహించారు. సీఎం డౌన్ డౌన్.. వద్దురా కాంగ్రెస్ ప్రభుత్వం.. కేసీఆర్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. మాజీ సర్పంచులు అరికెళ్ల ప్రసాద్, గుండెకారి రజిత, పరమేశ్వర్, శ్రీనివాస్, గోవిందాపూర్ గ్రామ అధ్యక్షుడు దాసి శ్రావణ్ కుమార్, పసుల ప్రవీణ్ కుమార్, మండల యూత్ అధ్యక్షుడు మారెపల్లి మోహన్, రైతుబంధు సమితి అధ్యక్షుడు కర్రు ఆదిరెడ్డి, బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ, సీనియర్ నాయకులు కిష్టయ్య, దూదిపాల రాజిరెడ్డి, మేకల వెంకటేశ్వర్లు, కరుణ్ బాబు, పొడిశెట్టి గణేశ్, కర్ణాకర్, దైనంపల్లి సుమన్, కూతాటి రమేశ్, దూలం నాగరాజు, కోసరి రాజు, రత్నాకర్, బోడకుంటి సురేందర్, కుసుమ సురేశ్ పాల్గొన్నారు.

కమలాపూర్‌లో..

కమలాపూర్ : రైతులకు వెంటనే రైతు భరోసా చెల్లించాలని బీఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలో ధర్నా చేపట్టారు. రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం వారిని నిండా ముంచుతోందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మౌటం అశోక్, ఇంద్రసేనారెడ్డి, అంకతి సాంబయ్య, మాట్ల వెంకటేశ్వర్లు, పుల్ల శ్రీనివాస్, జక్కుల రాజు, నాయినేని శ్రీనివాస్, గుర్రం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వేలేరులో..

వేలేరు : మాజీ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు వేలేరు మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు మరిజె నర్సింహారావు, మాజీ జడ్పీటీసీ చాడ సరితారెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్‌లో రైతులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అమలు కానీ హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందన్నారు. గత ప్రభుత్వంలో వేలేరు మండలానికి సాగునీరు అందించడానికి నిధులు మంజూరైన ఈ ప్రభుత్వం పనులు చేయడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సంపత్, వేలేరు గ్రామ కన్వీనర్ ఇట్టబోయిన భూపతిరాజ్, నియోజకవర్గ ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ కొయ్యడ మహేందర్, మండల యూత్ అధ్యక్షుడు గోవింద సురేశ్, నాయకులు జానీ, సూత్రపు సంపత్, ఇట్టబోయిన సంపత్, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

హసన్‌పర్తిలో..

హసన్‌పర్తి : హసన్‌పర్తిలోని జాతీయ రహదారిపై బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బండి రజినీకుమార్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ 66వ డివిజన్ అధ్యక్షుడు పాపిశెట్టి శ్రీధర్, నాయకులు చంద్రమోహన్, వేణుగోపాల్, భిక్షపతి, నాగరాజు, యుగేంధర్ పాల్గొన్నారు.

పున్నేల్ క్రాస్ వద్ద..

ఐనవోలు : బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి గుజ్జ గోపాల్‌రావు ఆధ్వర్యంలో మండలంలోని పున్నేల్ క్రాస్ జాతీయ రహదారిపై బీఆర్ఎస్ శ్రేణులు రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ కోఆప్షన్ ఉస్మాన్‌అలీ, మాజీ వైస్ ఎంపీపీ మోహన్, మాజీ కోఆప్షన్ గుంషావళి, మాజీ సర్పంచ్ సదానందం, మాజీ ఎంపీటీల ఫోరం మండల అధ్యక్షుడు సోమేశ్వర్‌రావు, మాజీ ఎంపీటీసీ రాజు, నాయకులు కుమార్, అశోక్, సంపత్, జిందా, సతీశ్, నాగరాజు, అశోక్, లక్ష్మణ్ గౌడ్, రాములు, రాజు, సారయ్య, అనిల్, సుధాకర్, దేవదాసు, జయశంకర్ పాల్గొన్నారు.

కాజీపేట చౌరస్తాలో ధర్నా చేస్తున్న రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు

హసన్‌పర్తి : జాతీయ రహదారిపై ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


ఎల్కతుర్తి : అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

ఐటీఐలో అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవాలి

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 20 : ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐలో వివిధ ట్రేడ్లలో ప్రవేశాల కోసం 7వ విడుత అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవాలని వరంగల్ ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ చందర్ తెలిపారు. 8, 10 పాసైన విద్యార్థులు www.iti.telangana.gov.in లో 30వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకొని సీటు పొందని వారు నేరుగా ఐటీఐలలో ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో హాజరుకావొచ్చన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి జీటీఏ పోటీ

సమావేశంలో మాట్లాడుతున్న ప్రభాకర్

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 20 : ఎమ్మెల్సీ(వరంగల్, ఖమ్మం, నల్లగొండ) స్థానానికి సంబంధించిన ఎన్నికల్లో జీటీఏ పోటీ చేస్తుందని, ఎమ్మెల్సీ అభ్యర్థిగా డాక్టర్ దుర్గం రవిని జీటీఏ పక్షాన పోటీ చేయడానికి ప్రతిపాదించినట్లు ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం(జీటీఏ) రాష్ట్ర అధ్యక్షుడు కాసం ప్రభాకర్ తెలిపారు. రాష్ట్రస్థాయి సమావేశం ఆదివారం హనుమకొండలోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ ఉన్నత పాఠశాలలో జీటీఏ జిల్లా అధ్యక్షుడు గుజ్జా వెంకటేశం అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఉపాధ్యాయులకు రావాల్సిన ఎంఈవో పోస్టులను జిల్లా పరిషత్ వారికి ఇచ్చినందుకు కోర్టుకు వెళ్లాలని తీర్మానించారు. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేరోజు బ్రహ్మచారి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దుర్గం రవి, రాష్ట్ర కోశాధికారి సైదులు, వరంగల్ జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి ప్రకాశ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి పబ్బోజు వీరాచారి, హనుమకొండ జిల్లా కార్యదర్శి అనిశెట్టి పరమేశ్వర్, హైదరాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు హుస్నాబాద్ రమేశ్‌గౌడ్, యాలాల కృష్ణారావు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నరసింహ, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షుడు శివ, కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు రమేశ్, కార్యదర్శి కిశోర్, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఉల్లెంగుల బాలరాజు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న తిరుపతి

'రేవంత్‌రెడ్డిని గద్దె దించడం మాదిగలతోనే సాధ్యం'

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 20 : రేవంత్‌రెడ్డిని గద్దె దించడం మాదిగలతోనే సాధ్యమని, ఈ నెల 24న కేయూలో జరిగే ఎంఎస్ఎఫ్ రాష్ట్ర సదస్సుకు వందలాది మంది తరలివచ్చి విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొచ్చు తిరుపతి పిలుపునిచ్చారు. కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షుడు కుమ్మరి శ్రీనాథ్ అధ్యక్షతన ఆదివారం కేయూ అతిథి గృహంలో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణను చేస్తానని మాట ఇచ్చి తప్పారని, ఇటీవల జరిగిన డీఎస్సీ పోస్టుల్లో మాదిగ విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. భవిష్యత్తులో మాదిగలను అణిచివేసే కుట్రలో భాగంగానే త్వరగా గ్రూప్-1,2,3,4 లైన్‌మెన్, జూనియర్ అసిస్టెంట్లు, పలు రకాల జాబ్ నోటిఫికేషన్ ఇచ్చారని, ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుంటే మాదిగ విద్యార్థులు నష్టపోతారన్నారు. ఎంఎస్ఎఫ్ కేయూ అధికార ప్రతినిధి ఓదెల అరిస్టాటిల్, కీర్తి దిలీప్, అరవింద్, మేకల వరప్రసాద్ పాల్గొన్నారు.

'కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కనుసన్నల్లోనే వర్గీకరణ'

ర్యాలీని ప్రారంభిస్తున్న మాలమహానాడు నాయకులు

కాజీపేట, అక్టోబర్ 20 : ఎస్సీ వర్గీకరణ అంశం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కనుసన్నల్లోనే జరుగుతున్నదని తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర నాయకుడు కొండ్ర నర్సింగరావు, పట్టణ అధ్యక్షుడు మర్యాల కృష్ణ అన్నారు. నగరంలో జరుగుతున్న మాలల ఆత్మీయ సమ్మేళనానికి ఆదివారం కాజీపేట పట్టణం నుంచి తరలి వెళ్తున్న మాల కులస్తులు మోటర్ సైకిల్ ర్యాలీని వారు జెండా ఊపి ప్రారంభించారు. కార్పొరేటర్ సంకు నర్సింగరావు, సంఘం నాయకులు పప్పుల గోవర్ధన్, సీహెచ్ కొమ్మాలు, కుమారస్వామి, రాజమొగిలి, సత్యనారాయణ, పడిదల శేఖర్, తండమల్ల వేణు, కొత్త రవి, మైలారం శంకర్, మహేందర్, వెంకటేశ్, బాబురావు, వెంకట్రావ్, రాజేశ్, యాదగిరి, రాజన్‌బాబు, భద్రయ్య, ఉప్పల్‌రావు, ప్రవీణ్, శ్రీకాంత్, రాజేందర్ ఉన్నారు.

NOTICE

On request of my client Kavati Venkateshwarlu, S/o. Komuraiah, R/o. H.No. 18-7-302, Laxmi Nagar, Kareemabad, Khila Warangal, Warangal it is hereby informed to the general public that my client on 16-10-2024 at about 6.45 PM while he was travelling from his house to under bridge has lost a cover containing the document No's 7293/2017 registered at S.R.O. Warangal Fort in respect of All the Open plot Nos. 16, 17, 18 & 19 totally admeasuring 904.00 Sq. Yards covered by survey Nos. 445/[illegible]/3, 445/B/2, 445/C/1 of Mamnoor Village, Khila (Fort) Warangal Mandal Warangal City & District in perukawada, when my client reached Meeseva centre at Perukawada, he had observed that the documents are lost. If anybody finds the original documents, they may handover the same to below mentioned address. If anybody misuses the aforesaid original document, the same shall be void and shall be liable to be prosecuted as per law.

Sd/- **PADMA ARAVIND** Advocate,
H.No: 8-11-180, P.N.B Lane,
J.P.N Road, WARANGAL.

ఉత్తమ బోధన అందించి, మార్గదర్శకంగా నిలవాలి

- పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క
- ఉద్యోగోన్నతులు పొందిన భాషోపాధ్యాయులకు సన్మానం

కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 20 : విద్యార్థులకు ఉత్తమ బోధనందించి ఉపాధ్యాయులు మార్గదర్శకంగా నిలువాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. హనుమకొండలోని టీటీడీ కల్యాణ మండపంలో ఉద్యోగోన్నతులు పొందిన భాషోపాధ్యాయులను రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం సన్మానించారు. రాష్ట్ర అధ్యక్షుడు చక్రవర్తుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీతక్క మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యను అందించడంలో వివక్ష చూపొద్దని, అందరికీ సమాన హక్కులు కల్పించేదే విద్య అన్నారు. అసమానతలను తొలగించాలని, విద్యార్థులకు మంచి, చెడు గురించి వివరించాలని సూచించారు. రాష్ట్ర ఏర్పాటులో టీచర్ల పాత్ర మరువలేనిదని గుర్తుచేశారు. పంచాయతీరాజ్ శాఖలో కారుణ్య నియామకం కింద ఉద్యోగాలు కల్పించేందుకు సీఎం సంతకం పెట్టారన్నారు. మొదటి విడుతలో 30 వేల ఉద్యోగాలు విడుదల చేశామన్నారు. రద్దయిన గ్రూప్-1 పరీక్ష నిర్వహిస్తుంటే అభ్యర్థులు అడ్డుకోవడం సరి కాదన్నారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్రెం గౌరీశంకర్‌రావు, రాష్ట్ర సభ్యులు షేక్‌హాజీ నూరాని, మర్రిపల్లి రమేశ్, ఎన్‌వీ శ్రీదేవి, నల్ల మాధవి, జీవీవీ ప్రసాద్‌రెడ్డి, హమీద్, బొల్లం కుమారస్వామి, జిల్లా బాధ్యులు పోలోజు శ్రీహరి, కానుగుల భద్రయ్య, అడ్లూరి వెంకటేశ్వర్లు, గుండు రవి పాల్గొన్నారు.

ప్రభుత్వ స్కూళ్ల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ఐనవోలు, అక్టోబర్ 20 : పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తొమ్మిది, పదో తరగతి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు ఎస్సై పస్తం శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని జడ్పీ పాఠశాలలో డ్రగ్స్, సైబర్ క్రైమ్స్‌పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. మొదటి బహుమతిగా రూ.3 వేలు, రెండో బహుమతిగా రూ.2 వేలు, మూడో బహుమతిగా వెయ్యి రూపాయలను ఈ నెల 21వ తేదీన నిర్వహించే పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమంలో అందజేయనున్నట్లు ఎస్సై తెలిపారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

దామెర : బాధిత కుటుంబానికి ప్రమాద బీమా చెక్కును అందజేస్తున్న చల్లా ధర్మారెడ్డి

దామెర, అక్టోబర్ 20 : బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటానని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆదివారం హనుమకొండలోని తన క్యాంపు కార్యాలయంలో దామెర మండలం దుర్గంపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త చిల్ల తిరుపతికి పార్టీ సభ్యత్వం ద్వారా మంజూరైన రూ.2లక్షల ప్రమాదబీమా చెక్కును అతడి తండ్రి రాజేందర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కార్యకర్తలు దురదృష్టవశాత్తు అకాలమరణం పొందితే వారి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు మాజీ సీఎం కేసీఆర్ ప్రతీ కార్యకర్తకు ప్రమాదబీమా చేయించారన్నారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు గండు రామకృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ జాకీర్‌అలీ, నాయకులు నేరెళ్ల కమలాకర్, దాడి మల్లయ్య, పుల్యాల రఘుపతిరెడ్డి, గండు దివాకర్, కొమురెల్లి, గండు సదానందం, గండు సైలానీ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ..

నడికూడ : మండలంలోని వరికోల్, చర్లపల్లి గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే చల్లా పరామర్శించారు. వరికోల్‌లో పిట్ట రాజయ్య, బొల్ల నర్సమ్మ, అల్లె బాలరాజు, రాచమల్ల లక్ష్మి, పర్శ కొమురయ్య, చర్లపల్లిలో గట్టు రాజయ్య, దావు రాజమ్మ, శీలం సమ్మక్క, పంతంగి రాములు, ఎదులాపురం శేఖరయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నేడు వరంగల్‌లో తాగునీటి సరఫరా బంద్

వరంగల్, అక్టోబర్ 20 : వరంగల్-ఖమ్మం రోడ్డులోని వాల్‌మార్ట్ ప్రాంతంలో ప్రధాన పైప్‌లైన్ లీకేజీ మరమ్మతులు జరుగుతున్న నేపథ్యంలో సోమవారం పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ రామోజు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. శివనగర్, ఆర్ఎస్ నగర్, ఎంఎస్ నగర్, చింతల్, మిల్స్‌కాలనీ, శాకరాశికుంట ప్రాంతాల్లో తాగునీటి సరఫరా నిలిపివేస్తున్నామని, ప్రజలు సహకరించాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996

సుందరం హోమ్

నమోదిత కార్యాలయం: నెం. 21, పటుల్లాస్ రోడ్, చెన్నై-600 002.
కార్పొరేట్ కార్యాలయం: సుందరం టవర్స్, నెం. 46, వైట్స్ రోడ్, చెన్నై-600 014.
శాఖ కార్యాలయం: 1వ అంతస్తు, ''కండకట్ల గేట్‌వే'', KUC క్రాస్ రోడ్, నయీమ్ నగర్, హన్మకొండ, వరంగల్-506009. ఫోన్: 0870-2441244

స్వాధీనతా ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1) మరియు అనుబంధం IVతో చదువబడే సెక్షన్ 13(4) క్రింద జారీ చేయబడినది

సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి **రుణగ్రహీత: శ్రీ నాగరాజు ఓడెల, సహ-రుణగ్రహీత: శ్రీమతి శైలజ ఓడెల** వారికి **సెక్షన్ 13(2) క్రింద 29-07-2024 తేదీగల డిమాండ్ నోటీసు** జారీచేసి సదరు నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులోగా 29-07-2024 నాటికి **లోన్ అకౌంట్ నెంబర్: WGL20220077** క్రింద చెల్లించాల్సిన మరియు నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 30,38,297/- (ముప్పై లక్షల ముప్పై ఎనిమిది వేల రెండు వందల తొంబై ఏడు రూపాయలు మాత్రమే)** మరియు భవిష్యత్ వడ్డీ+వ్యయాలు+ ఇతర చార్జీలు కలిపి సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించాల్సిందిగా కోరుతున్నారు. రుణగ్రహీత(లు) పైన తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడం చేత, SARFAESI చట్టంలోని రూల్ 8తో చదవబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించి అధీకృత అధికారి దిగువ వివరించబడిన ఆస్తిని **16-10-2024**న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులోగల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతకు తెలియజేయడమైనది. సదరు ఆస్తితో ఏవిధమైన లావాదేవీ నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు **16-10-2024** నాటికి **రూ. 31,01,791/- (ముప్పై ఒక్క లక్షల ఒక వేయి ఏడు వందల తొంబై ఒక్క రూపాయలు మాత్రమే)** మరియు భవిష్యత్ వడ్డీ+ ఖర్చులు మరియు ఇతర చార్జీలు కలిపి సదరు మొత్తం కొరకు **సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** చార్జ్‌కు లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందు మూలంగా హెచ్చరించడమైనది.

ఆస్తి షెడ్యూల్: జాయింట్ సబ్ రిజిస్ట్రార్-11 (వరంగల్ ఫోర్ట్) అధికార పరిధిలో, మరియు వరంగల్ రిజిస్ట్రార్ కార్యాలయం జాయింట్ సబ్‌రిజిస్ట్రార్-1 మరియు 2 లోకి వచ్చే రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ మరియు సబ్ జిల్లా వరంగల్ అధికార పరిధిలో, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, హన్మకొండ, వికాస్ నగర్ వద్ద గల, వరంగల్ సిటీ మరియు అర్బన్ జిల్లా, హన్మకొండ మండలం, వడ్డేపల్లి రెవెన్యూ గ్రామంలోని సర్వే నెం.133 మరియు 134లో 66.88 చ.మీటర్లకు సమానమైన 80.00 చ.గజాలు విస్తీర్ణం 350.00 చ.అ. ప్లింత్ ఏరియాచే కవర్ చేయబడిన, GWMC ఇం.నెం.2-9-